చిన్నకథ

1

రమాదేవి పుట్టిన వూరు పట్టం కాకపోయినా పట్నానికి వుండవలసినన్నీ సౌంగులన్నీ ఆ వూరికి వున్నవి. అందువల్ల అక్కడి వాళ్ళకు కొంత పట్నపు నాగరికత, పల్లెటూరి ప్రాచీన సంప్రదాయాలూ కూడా అలవడడం సహజం. ఆమెనూ గొప్ప అందకత్తె అని చెప్పవచ్చును. ఆమెమీద అభిమానమూ, ప్రేమా లేనివాళ్ళయితే, కురూపి అని ఎవ్వరూ అనలేరు.

వాళ్ళది సంపన్న వక్కపు కుటుంబం. బొత్తిగా లేనివాళ్ళనీ చెప్పలేము; బాగా జరిగేవాళ్ళనీ చెప్పలేము. తండ్రికి ఏ ఉద్యోగమూ, వుద్యోగమూ లేదు. పొలంలో కాయకష్టం చేసి బాగా పంటలు పండిస్తాడు. ఆ వలసాయం మీదనే వాళ్ళ కుటుంబం ఆధారపడి వుంటుంది

రమ వాళ్ళ వూళ్ళోవున్న హైస్కూలులో పాలుగా పారం చదువుతూ, చదువుతూ మానివేసింది. ఆమె వ్యక్తిత్వాలు కావడంతోటే తండ్రి దీక్షితులు చదువు మానిపించివేశాడు. సంపాదనకు పెద్ద చదువులు అక్కరలేదనీ, ఏదో కొంత జ్ఞానం వుండి, గృహకృత్యాలు వడువుకోవడానికి చేతవలుతే చాలునని అతని అభిప్రాయం. తల్లి తండ్రుల చాటున వుండి, వారి చెప్పుచేతుల్లో శయారైన రమ తాను ఆరో పారువైనా వూర్తి చేయాలనే పట్టుదల కూడా పట్టలేదు. చదువు పూర్తి చెయ్యకపోయినా ఆ అమ్మాయి తోక జ్ఞానం పూర్తిగా సంపాదించింది. తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ వుండడంవల్ల పిల్లల పంరక్షణ బాగా అనుభవం కలుగుతుంది. ఇంట్లో తల్లికి ఏ పని ఇలో సాయపడుతూ వున్నందున, ఇల్లు చక్కగా అమర్చి వుంచుకోవడం, శుచిగా, రుచిగా వంట చెయ్యడం నేర్చుకున్నది. తనది అమృత హస్తం అంటూ తండ్రే ఆమెను ప్రశంసించేవాడు అన్నం దప్పుడు.

ఆమె చదువు మానివేయడానికి మరో కారణం కూడా వున్నది. ఆమె స్కూలు పైనలు దాకా తరిచినే, ఆమెకు కాబోయే భర్త అంతకంటే కొంత ఎక్కువ చదివినవాడై వుండాలి. అలాంటి వాళ్ళు, అనుకూలమైన వాళ్ళు తొరకాలంటే చిక్కువగా కట్నాలు కావాలి. అలా ఇవ్వడానికీ దీక్షితులకు శక్తి లేదు. ఏ మెట్రిక్కు పాసయిన, చిన్న వుద్యోగం చేసుకుంటున్నా వాడికయినా ఇచ్చి పెళ్ళి చెయ్యడానికన్నీ, కొంత ఖర్చు పెట్టవలసే వున్నది. తృణమో, ఫణమో ముట్టజెప్పవలసే వున్నది. లేకపోతే, ఆ మాత్రపు సంబంధమైనా దొరకలేదు. ఈ పరిస్థితులు అన్నీ ఆలోచించే ఆయన రమాదేవి చదువు మానివేసింది. అర్హత పరాన్వేషణకు ప్రారంభించాడు.

రమాదేవి చక్కదనాన్నీ, పని పాటులలో నేర్పునూ గ్రహించి, పెద్ద చదువులు చదువుకున్నవాళ్ళు కూడా ఆమెను వివాహమాడాలనే కుతూహలాన్ని వ్యక్తం చేశేవారు. కాని, వాళ్ళ చదువులకు పెట్టిన ఖర్చునూ, ఉద్యోగ సంపాదనకయ్యే పెట్టుబడినీ కట్నాల మూలంగా సంపాదించాలనే తలిదండ్రులకు ఎదురు మాట చెప్పలేక వూరుకునేవారు. వెతగ్గా, వెతగ్గా తిరగ దీక్షితులకు లక్ష్మీపతి అనే యువకుడు ఒకడు—స్కూలుపైనలు ప్యాసయినవాడు—లభించాడు. పరాన్వేషణం కోసం దీక్షితులు తిరుగుతూ వుంటే—ఉద్యోగాన్వేషియై లక్ష్మీపతి తిరుగ సాగాడు. ఇలువురూ ఒకచోటు తారుపడ్డారు. ఒకరి సంగతి ఒకరు తెలుసుకున్నారు వరుడు లభించాడని దీక్షితులూ, ఉద్యోగం దొరక్కపోయిన వివాహం అవుతుందనే మాచనపల్లి లక్ష్మీపతి సంతోషించారు.

దీక్షితులు వరుని తలిదండ్రులను కలుసుకొని తన కోరికను వెల్లడించాడు. తానూ సామాన్యుడనీ, ఎక్కువ కట్నాలూ, కానుకలూ యివ్వలేకపోయినా తగుమాత్రం ముట్టజెప్తానని, ముద్దూ ముచ్చటా జరుపుతానని మాట యిచ్చాడు ఎక్కువ చదువులేక, వుద్యోగమూ లేక ఉన్న కుమారుడుకి ఏ మాత్రం లభించినా మంచిదే అనీ, ఎక్కువ కట్నాలు కోరి ఖండించి మాటాడడం భావ్యం కాదనీ లక్ష్మీపతి తండ్రి "సరే" అని తల వూపాడు. కాని ఉభయ ఖర్చులూ దీక్షితులే భరించాలని మాత్రం నొక్కి చెప్పేశాడు. విధిలేక—దీక్షితులు తానికి సమ్మతించవలసి వుచ్చింది.

వివాహం జరుగుతున్నప్పుడే ఒక పేచీ వచ్చింది. వధువు మెడలో మంగళ మాత్రం కట్టేముందు లక్ష్మీపతి తండ్రి—వరకట్నం అయిదువందల వదిహేన్లయినా ఉన్నేనే గాని తర్వాతి తంతు జరగడానికి వీలులేదని మొండిపట్టు పట్టాడు. కట్నాలూ, కానుకలూ నిష్కారణంగా బూడిద పాలుచెయ్యకపోతే దేనికయినా ఉపయోగించేది కదా" అని. ఆ మరుక్షణమే తోచేది. "ఇప్పుడు దండు గయితే నేం? ఎప్పుడన్నా అదృష్టం బయటు పడితే వేంకట్రెడ్డి వస్తుంది గదా! అంత లాభం రాదు దానికి లూ మాత్రం ఖర్చు పెట్టడానికి ఎంత మాత్రమూ వెనుక తియ్యకూడదు" అని. కాని అప్పు దప్పుడు చేతిలో డబ్బిడి అయినా లేనందువల్ల—పూర్తి చేసిన పనిబ్బు వంపడానికి వీలులేక పోయేది.

ఒకసారి ఆతడు పనిబ్బు పూర్తి చేసి, తన దగ్గిర డబ్బు లేనందున ఒక మిత్రుడి దగ్గిరికి వెళ్ళి రెండు రూపాయలు అప్పు అడిగాడు. ఆ స్నేహితుడు "నీకు అప్పు యివ్వడానికి ఏమీ అభ్యంతరం లేదు. కాని, యిలాటి వాటికి డబ్బు తగలెయ్యడం నా కెంతమాత్రం యిష్టంలేదు. దీని క్కాకుండా, మరి దేనికైనా అయితే చెప్పు. ఇప్పాను" అని ఆనడంతో లక్ష్మీపతికి ఎంతో రోషం కలిగింది. ఆ పనిబిలును పంపనే లేదు. ఉండబట్టక—ఎలితాలు. ప్రకటింపబడిన తర్వాత తమ పూర్తి చేసినదానితో కంపేరు చేసి చూడగా కంటే ఒకే ఒక్క తప్పు వచ్చింది—"అయ్యో! ఎంత అదృష్టహీనుణ్ణి. ఈ సొల్యూషను పంపితే కొన్ని వేలు వచ్చేది కదా! తెలివిలేక ఈ అవకాశాన్ని పోగొట్టుకొన్నాను. ఇకముందు ఎవ్వరినీ అప్పు అడక్కుండానే—ఎవ్వరికీ తెలపకుండానే పనిని స్వీకరిస్తాను" అని అనుకొని, మను ముందు ఏ విధంగా చేపేది నిర్లక్ష్యంగా సుదీర్ఘంగా ఆలోచించ సాగినాడు, లక్ష్మీపతి.

3

లక్ష్మీపతి టాటరీలకూ, పనిబ్బుకూ విపరీతంగా ఖర్చు పెడుతున్నాడని అందరూ అనుకోవడంతో ఆతని తల్లి దండ్రులకు ఈ సంగతి తెలిసి పోయింది. "ఇలా డబ్బు తగలేస్తే సంసారం ఎలా గడుస్తుందిరా?" అని తల్లి మృదువుగా మందలించింది. "ఇలాంటి వేషాలు వేస్తే నా ముఖం లుక చూడవద్దు" అని తండ్రి గట్టిగా చెప్పివేశాడు. లక్ష్మీపతి మనస్సు నిరాశతో నిండిపోయింది.

ఆతనికి జీవితంపైనే విస్పృహ కలిగినది. తాను బాధ పడడమే కాకుండా ఒక అమాయకురాలి గొంతుకు ముడివేసి, ఆముగ్ధ హృదయ జీవితం కూడా దుఃఖమయం చేస్తూ వున్నందుకు ఆతడు ఎంతో క్షోభ పడ్డాడు. రమ ప్రాసిన జాబులకైనా తాను ప్రత్యుత్తరం లివ్వక వాటా ప్రకారంగా ప్రవర్తించినందుకు ఆతని అంతరాత్మ ఆతనిని బాగా నిందించినది.

కొన్ని నెలలుగా రమ సమాచారమే లక్ష్మీపతికి తెలియలేదు. ఆమెను కొంచెమైనను లక్ష్యపెట్టక పోవడమ—ఆతనికి తన స్థితిగతులను మళ్ళీ మళ్ళీ ఆమె తెలియజేయ దలచనూ లేదు. తెలియజేసినందున ప్రయోజనమూ లేదు. ఆమెను గురించి ఆలోచించడానికి తనకు అధికారం లేదని ఆతడు అప్పుడప్పుడు అనుకొనేవాడు.

రమకు జీవితం దిన దినమునకూ దుర్భరంగా తోచింది. మనోవేదన ఆమెను పూర్తిగా కుంగదీసి, శరీరారోగ్యాన్ని చెరిచినది. ఆమె చాలా జబ్బు పడింది. తేరుకోడానికి నాలుగైదు వారాలు పట్టింది. ఈ జబ్బుతో ఆమె సౌందర్యం అంతరించింది. రూపమే పూర్తిగా మారిపోయి, పొలిక పట్టడం కూడా చాలా కష్టతరమై పోయింది.

తన శరీరం వంగతి ఆమె లక్ష్మీపతికి తెలపలేదు. తెలిపితే మాత్రం ప్రయోజనం ఏమిటి? పోయి, ఆమెను చూడడానికయినా అతనికి ధైర్యం లేదే!

4

ఆ సాయంకాలం లక్ష్మీపతి చాలా హుషారుగా వున్నాడు. వార్తాపత్రికలు కొని, అందులోని పజిలు సొల్యూషనును—తన దగ్గిరున్న ప్రతితో కంపేరుచేసి ఒకటికి రెండు సార్లు చూచుకున్నాడు. అతని ముఖం ఆనందంతో విప్పారింది. ఎదోక రెండుపేరులు జాగ్రత్తగా చూచుకొని చివరకు తేల్చుకున్నాడు—తన ప్రతి ఒక్క తప్పూ లేకుండా సొల్యూషనుతో సరిపోయిందని. అతను ఆనందాన్ని పట్టలేక గబ గబా తల్లి దగ్గరకు వెళ్ళి "అమ్మా! అమ్మా! ఈసారి పజిలులో నేను గెలవాను. కొన్ని వేలు బహుమానంగా రావచ్చును" అన్నాడు.

"మంచిది నాయనా! చాలా సంతోషం! దీనితో మన కష్టాలన్నీ గట్టెక్కుతాయి. అప్పులన్నీ తీర్చుకుని, హాయిగా వుండవచ్చు" అన్నది ఆమె.

ఇంతలో తండ్రి కూడా అక్కడికి వచ్చి సంగతి తెలుసుకున్నాడు. మనస్సులో ఆనందం బయటపడకుండా "ఏమిరా, పజిల్సుకు కట్టిన డబ్బుని వెన్నూ కూడా మానవలే దన్నమాట! పోనీలే అది కొంత మేలే అయింది. ఇకనీద నయినా ఆ కట్టడం ఏమానెయ్యి. వచ్చిన దేదో వూడిపోగలదు. ఇంతకూ ఎంత పొమ్ము వస్తుందేమిటి!" అని అన్నాడు.

"ఎంతో తెలియదు. ఏ సొల్యూషను పేపర్లలో పడింది. వాటి కరెక్టుగా ఉన్నది. ఎందరివి సరిగా వుంటే ఆ పొమ్ము విభజించేలా అందరికీ సమానంగా పంచిపెడతారు"

"ఒకరో, యిద్దరో తప్ప అందరూ సరిగా పూర్తిచేసి వుండరులే! ఈ దెబ్బతో దీక్షితులు గర్వం పూర్తిగా అణగిగొడుతాను. మంచి సంబంధం చూచి, నీకు మళ్ళీ పెళ్ళి చేస్తాను."

ఈ మాటలకు లక్ష్మీపతి నిర్ఘాంతపోయాడు. తల్లి వోరు తెరుచుకుని అలాగే నిలబడిపోయింది.

లక్ష్మీపతి వెల వెలపోతూ "నేను ఇదివరలో చాలాసార్లు జా పేరున కట్టగా ఏమీ ప్రయోజనం లేకపోయింది. వాటి అదృష్ట జాతకం కాదని నిర్ణయించుకుని యీసారి మీ కోడలి పేరున కట్టేనాను. ఆ పొమ్ము ఆమె పేరున—వాళ్ళ వూరికే వస్తుంది. ఇలాంటి మొత్తాలు అధికారులు స్వయంగా వచ్చి, హక్కుదారులకు ఇస్తారు" అన్నాడు.

"కోడలు అదృష్ట జాతకురాలని నేను మొదట్నుంచీ అనుకుంటూనే వున్నాను. పెళ్ళి అయిన తర్వాతే గదా, అబ్బాయికి ఉద్యోగం దొరకడం:" అన్నది తల్లి.

తండ్రి మాటమాటకు అరకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

5

మర్నాడు ఉగాది పండుగ. స్వప్నంలో కూడా అనుకోని రీతిగా జరిగిన సంఘటనకు దీక్షితుల కుటుంబంలోని అందరూ తూ, ఆశ్చర్యపడి, ఎంతో ఆనందించారు.

ఇన్నేళ్ళుగా తమ సంగతే ఎత్తని లక్ష్మీపతి అనుకోకుండా వారి ఇండిటికి వచ్చాడు. అతనిని అందరూ ఎంతో ఆశ్చర్యంగా చూసి గౌరవించారు.

కళాహీనమైన రమాదేవి ముఖంలో క్రొత్త కళలు ప్రవేశించాయి. పొలిక కట్టడానికే కష్టంగా వున్న ఆమెను చూచి లక్ష్మీపతి వివారంతో ముఖం వంచుకున్నాడు. అట్టి స్థితికి కారణం తానే అని తెలుసుకుని, అతడు రెండు మూడు వేడి బాష్పబిందువులను విడిచాడు.

పండుగు వెళ్లిన తెండు మూడు తోజులలో మంచి ముహూర్తం చూచి తాను రమాదేవిని తీసుకువెళ్లేటట్టు అతడు అత్త మామలకు తెలియజేశాడు.

వాటి మధ్యాహ్నం లక్ష్మీపతి, భార్యతో కొంతసేపు ఇష్టాగోష్ఠిగా గడిపాడు. వెనకటి సంగతులకు గల కారణాలు వివరించి, వాటినన్నిటినీ మరిచిపోవాలని ప్రార్థించాడు. అతడు ఆమెతో మాటలాడడానికి శాంతి లుబే ప్రారంభం.

"అలుగే, ఇన్నాళ్ళూ విముఖులుగా వున్న మామగారు, ఇప్పుడు నాకు నమ్మతించారంటే ఏదో గొప్ప విశేషం వుండి తీరాలి కదా. అన్నది ఆమె.

"అవును. మువ్వురింటికి ఋణ దీపమని యిప్పుడు భావిస్తున్నారు. నీకు యీ ఉగాదికి ఒక గొప్ప కానుక ఇచ్చి, నిన్ను మా యింటికి గొప్ప కానుకగా తీసుకువెళుతున్నాను. అంతంటి గొప్ప నమ్మకమూ, గౌరవమూ పిల్లకు ఏర్పడింది.

ఆమె చిరునవ్వు నవ్వుతూ తలవంచుకున్నది.

"నేనిదివరలో టాటరీలకూ, పజిల్సు కూ చాలా డబ్బు తగలేశాను. ఏదాపతులునా సొమ్ము వస్తే వేరింటి కాపురం పెట్టి నిన్ను తీసుకు వెళ్లవలెనని నా సంకల్పం. కాని, నాది అదృష్ట జాతకం కాకపోయినది. ఈ సారి నీ పేర పజిలు వెయ్యగా మొదటి బహుమానం వచ్చింది. పదహారు వేల పైచిల్లర సొమ్ము వస్తుంది. ఇదంతా నీకు ఉగాది కానుకగా బహూకరిస్తున్నాను. ఈ సొమ్మును అధికారులు మూడు నాలుగు లోజుల్లో తెచ్చి నీకు ఈయగలరు. నువ్వు గొప్ప అదృష్ట వంతురాలవు. నిన్ను బట్టి నేనూ ఇప్పుడు గొప్ప అదృష్ట జాతకుడను అయినాను" అని లక్ష్మీపతి చెప్పుతూ, తన తల్లిదండ్రులు ఆమెను ఎలా ప్రశంసిస్తున్నదీ వివరించాడు. ఆమెకు కొంత సేపు నిశ్చేష్టత కల్గింది. తర్వాత ఆమె నవ్వుతూ కష్టపడిన దొకరూ, ఫలాన్ననుభవించేవారు ఒకరున్నారా? పండుక్కి అల్లుడు అత్తవారింటికి వస్తే అత్తవారే కానుక నివ్వాలికదా. శక్తి లేని మావాళ్లు నీ కేమీ యివ్వలేకపోయినా నేనే మీకు కట్టు నిస్తాను. వాళ్ళు వచ్చే బహుమానం మీకే అందజేస్తాను. భార్యకు భర్తయే కదా సమస్తమున్నూ. అన్నది.

"ఆ సొమ్ము నీది. నీ యిష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకోవచ్చును. కాని ఒక సంగతి, పజిలు అధికారులు సొమ్ము యిస్తూ మీకు మొదటి బహుమానం ఎలా వచ్చిందని అడుగుతారు. అడి

ఏప్రిల్ మూడవ తేదీని కాకినాడలోని ఉప్పుచేరుపై వంతెనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

పండుగ బహుమతి ★

శ్రీ బులుసు వేంకట రమణయ్య

తరం లేదు. కాని, యిలాటి వాటికి డబ్బు తగలెయ్యడం నా కెంతమాత్రం యిష్టంలేదు. దీని క్కాకుండా, మరి దేనికైనా అయితే చెప్పు. ఇప్పాను" అని ఆనడంతో లక్ష్మీపతికి ఎంతో రోషం కలిగింది. ఆ పజిలును పంపనే లేదు. ఉండబట్టక—ఎలితాలు. ప్రకటింపబడిన తర్వాత తమ పూర్తి చేసినదానితో కంపేరు చేసి చూడగా కంటే ఒకే ఒక్క తప్పు వచ్చింది—"అయ్యో! ఎంత అదృష్టహీనుణ్ణి. ఈ సొల్యూషను పంపితే కొన్ని వేలు వచ్చేది కదా! తెలివిలేక ఈ అవకాశాన్ని పోగొట్టుకొన్నాను. ఇకముందు ఎవ్వరినీ అప్పు అడక్కుండానే—ఎవ్వరికీ తెలపకుండానే పనిని స్వీకరిస్తాను" అని అనుకొని, మను ముందు ఏ విధంగా చేపేది నిర్లక్ష్యంగా సుదీర్ఘంగా ఆలోచించ సాగినాడు, లక్ష్మీపతి.

3

లక్ష్మీపతి టాటరీలకూ, పజిల్సుకూ విపరీతంగా ఖర్చు పెడుతున్నాడని అందరూ అనుకోవడంతో ఆతని తల్లి దండ్రులకు ఈ సంగతి తెలిసి పోయింది. "ఇలా డబ్బు తగలేస్తే సంసారం ఎలా గడుస్తుందిరా?" అని తల్లి మృదువుగా మందలించింది. "ఇలాంటి వేషాలు వేస్తే నా ముఖం లుక చూడవద్దు" అని తండ్రి గట్టిగా చెప్పివేశాడు. లక్ష్మీపతి మనస్సు నిరాశతో నిండిపోయింది.

ఆతనికి జీవితంపైనే విస్పృహ కలిగినది. తాను బాధ పడడమే కాకుండా ఒక అమాయకురాలి గొంతుకు ముడివేసి, ఆముగ్ధ హృదయ జీవితం కూడా దుఃఖమయం చేస్తూ వున్నందుకు ఆతడు ఎంతో క్షోభ పడ్డాడు. రమ ప్రాసిన జాబులకైనా తాను ప్రత్యుత్తరం లివ్వక వాటా ప్రకారంగా ప్రవర్తించినందుకు ఆతని అంతరాత్మ ఆతనిని బాగా నిందించినది.

కొన్ని నెలలుగా రమ సమాచారమే లక్ష్మీపతికి తెలియలేదు. ఆమెను కొంచెమైనను లక్ష్యపెట్టక పోవడమ—ఆతనికి తన స్థితిగతులను మళ్ళీ మళ్ళీ ఆమె తెలియజేయ దలచనూ లేదు. తెలియజేసినందున ప్రయోజనమూ లేదు. ఆమెను గురించి ఆలోచించడానికి తనకు అధికారం లేదని ఆతడు అప్పుడప్పుడు అనుకొనేవాడు.

రమకు జీవితం దిన దినమునకూ దుర్భరంగా తోచింది. మనోవేదన ఆమెను పూర్తిగా కుంగదీసి, శరీరారోగ్యాన్ని చెరిచినది. ఆమె చాలా జబ్బు పడింది. తేరుకోడానికి నాలుగైదు వారాలు పట్టింది. ఈ జబ్బుతో ఆమె సౌందర్యం అంతరించింది. రూపమే పూర్తిగా మారిపోయి, పొలిక పట్టడం కూడా చాలా కష్టతరమై పోయింది.

తన శరీరం వంగతి ఆమె లక్ష్మీపతికి తెలపలేదు. తెలిపితే మాత్రం ప్రయోజనం ఏమిటి? పోయి, ఆమెను చూడడానికయినా అతనికి ధైర్యం లేదే!

4

ఆ సాయంకాలం లక్ష్మీపతి చాలా హుషారుగా వున్నాడు. వార్తాపత్రికలు కొని, అందులోని పజిలు సొల్యూషనును—తన దగ్గిరున్న ప్రతితో కంపేరుచేసి ఒకటికి రెండు సార్లు చూచుకున్నాడు. అతని ముఖం ఆనందంతో విప్పారింది. ఎదోక రెండుపేరులు జాగ్రత్తగా చూచుకొని చివరకు తేల్చుకున్నాడు—తన ప్రతి ఒక్క తప్పూ లేకుండా సొల్యూషనుతో సరిపోయిందని. అతను ఆనందాన్ని పట్టలేక గబ గబా తల్లి దగ్గరకు వెళ్ళి "అమ్మా! అమ్మా! ఈసారి పజిలులో నేను గెలవాను. కొన్ని వేలు బహుమానంగా రావచ్చును" అన్నాడు.

"మంచిది నాయనా! చాలా సంతోషం! దీనితో మన కష్టాలన్నీ గట్టెక్కుతాయి. అప్పులన్నీ తీర్చుకుని, హాయిగా వుండవచ్చు" అన్నది ఆమె.

ఇంతలో తండ్రి కూడా అక్కడికి వచ్చి సంగతి గిరజ "నేనూ, నా భర్తా కలిసి, వారం రోజులు ఎంతో ఆలోచించి దీన్ని పూర్తి చేశాము." అని మాత్రం చెప్పు. వెనకటి సంగతులు ఏమీ మాచించినైనా మాచించకు" అన్నాడు అతడు.

"అయితే, మరి మనం వేరింటికి కాపురం పెట్టక్కర లేదన్నమాట."

"డబ్బు లేనప్పుడు వేరింటి కాపురం. డబ్బు వస్తే, కలిసివుండవలసినదే గదా, ఇంతకూ నువ్వు మా గృహలక్ష్మివి. నీ పేరు కూడ అదే. సంసార చక్రం నడువవలసిన దానవూ నీవే. నువు చెప్పినట్లే లుక మా లుంట్లో అందరూ నడుచుకుంటారు. ఎదురుమాట చెప్పరు. ఇలాగున గట్టిగా మాట లుచ్చాడు."

తమాదేవి నవ్వుతూ "అవును. బాగా బోధ పడింది. నాళ్ళు ఏమయినా వ్యతిరేకంగా ప్రవర్తిస్తే నేనే వేరింటి కాపురం పెడతానని భయం ఎందుకు వుండదూ?" అన్నది.

"హాహ్హాహా. నేనూ భయపడవలసినదే." అని అంటూ లక్ష్మీపతి పకాలున నవ్వాడు.

కళాహృదయం

(3 వ పేజీ తరువాయి)

సాంప్రదాయబద్ధమైనవే. ఈ జీర్ణ శిల్పాలలో కెల్ల విశిష్టమైన దొక శంఖు చిత్రహారమాత్రమే.

జావా శిల్ప సంపదకు ఏ దేశంతోనూ తీసిపోదనిపిస్తుంది. బోరోబుదూర్ నగరంలో ఉన్నత శిల్పాలు, నిర్మాణాలు అనేకం వున్నాయి. కొండ కొమ్ములలో, పర్వత శిఖరాగ్రాలపై నిర్మితాలైన కట్టడా అనేకం ఉన్నాయి. మనం చూస్తూంటే దీర్ఘ శుభాకారంలో వున్న అనేక కట్టడాలు యాత్రికులకు ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. ఇక్కడి గోడలమీద ప్రతి అంగుళం, బుద్ధ బోధనలు చాటి చెబుతున్నాయి. ఏడు అంతస్థుల లోనూ వాలుగింట పెద్ద గాథలను రూపొందే శిల్పాలు దీర్చిదిద్దబడి వున్నాయి. పై మూడింటిలో శే గంటల మధ్య పద్మాసనాసీనుడైన బుద్ధ భగవానుడు సాక్షాత్కరిస్తాడు. ఈ శిల్ప క్షేత్రానికి మొదట ప్రవేశ ద్వారాలలో—అద్భుత నిర్మితమైన బుద్ధమూర్తి శిల్పం—సారనాథ్ శిల్పాన్ని జ్ఞప్తికి తెస్తుంది. మానవ దృష్టికి అతీతమైన పరమప్రాణపు మూర్తియైన బుద్ధ దేవుని హృదయం ఇచట దర్శించవచ్చు.

ఉన్నతాలైన ఈ శిల్పాలు, నిర్మాణాలు, కట్టడాలు, శిల్ప విన్యాసాలు చూచినపుడు, చూపరుల ఆత్మలు ఒకరిని అలా స్తంభింపచేస్తాయి. ఈ శిల్పాలతో విస్తృతమైన దేశంయావత్తైలక్షల చదరపు మైళ్ళు. అంతమేర కోట్లకొలది బౌద్ధ శిల్పాలను, కళాఖండాలను నిర్మించిన మహనీయుల ఎవరో, ఎవరమూచెప్పలేం. వారికి ఏ ఒక్కరిపేరు మనకు తెలియదు. వారికి మనవలి కీర్తిదాహం లేదు. ఏ పరమ ప్రయోజనాన్ని ఆశించి వారి కళ తమను చేశారో అది వారికి లభ్యమయిందో. వారు పునీతులయ్యారు. సృష్టి రహస్యాన్ని చూపెట్టడం కొరకే వారి విశిష్ట శిల్ప సృష్టి కావించి వుంటారు. శిలా సంగీతాలలో తమ ఆత్మల్ని, ఉద్వేగాల్ని కృతికెగించి, చిరకీర్తి గడించిన ఆ మహనీయులు ధన్యులు.

విజయలక్ష్మి పండిట్

లండన్, ఏప్రిల్ 10—బ్రిటన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఘనా ప్రధాని అన్వానంతో సద్భావ మాచకంగా వే దిక్కడినుంచి విమానంలో ఆక్రాకు బయలుదేరి వెళ్లింది.

ఆక్రాలో నాలుగు రోజులు వుండి ఆమె తన ప్రభుత్వంతో సంప్రతింపులకై ఢిల్లీకి బయలుదేరి వెడుతుంది. ఇండియాలో ఆమె ఆరు వారాలపాటు వుంటుంది.

చిత్రసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

రాత్రివేళ రాజప్రాసాదంలో ప్రవేశించి కట్టు బడిపోయి, జైలుకు గొనిపోబడతాడు.

అక్కడ తల్లి (శ్రీమతి కన్నాంబ) తారసపడి, అతని వేలిమీద పుట్టు మచ్చను చూసి కుమారుడని గ్రహించి, సేనాపతి తాళమను పి విధంగా వంచించి, తమ్ము నిర్బంధించినది, ఏమిశంగా సేనాపతి తలుపుకుపోయి, పుంజుగా కుమార్తె కొడుకు (మందర్) తావపై ప్రవాహంలో కొట్టుకుపోయిన నది వివరిస్తుంది.

అక్కడముంచి తమ్ముకు పోతానికి చేసిన ప్రయత్నంలో తల్లి మరణించగా సుందర్ పారిపోలు సముద్రంలోకి ఉరుకుతాడు. అతణ్ణి సముద్రపు తొంగలు కాపాడి తమ కోయతాళా తగ్గకుండా తీసుకు పోతారు.

అక్కడ మందాకిని (వైజయంతిమాల) అతనిని చూసి ప్రేమిస్తుంది. సేనాపతిపై పగ తీర్చుకోవానికి మందాకినితో తిరిగి వస్తానని చెప్పి తావపై జయులుదేరిన సుందర్ మారు వేషాలతో ఆనగరంలోనే మసలుతూ, మంత్రిచే రహస్యంగా పెంచబడుతున్న పద్మను (పద్మిని) ఒక ఉద్యోగ నిర్వహించడం చూసి కాపాడతాడు. సేనాపతి ఇది విని కటులతో అక్కడకు వచ్చిన సమయంలో సుందర్ పద్మను తీసుకొని పారిపోతాడు. మారు వేషంలో ఆ స్థానంలో ప్రవేశించి, సేనాపతిని తన బసకు తీసుకువెళ్లి అక్కడ నిపి ఎక్కించి, పద్మచే వృత్యాలు చేయించడానికి అదే సమయంలో తన తండ్రిని జైలునుంచి కాపాడడానికి ఉద్దేశించగా, తన పట్టణంనుంచి వచ్చిన మందాకిని తలుపుకొంటుంది. మందాకిని, పద్మ నృత్యం చూసి తాను కూడా తన వాట్యప్రతిభను ప్రదర్శిస్తుంది.

ఈ సమయంలోనే సుందర్ మందాకినిని తాత్కాలికంగా నిర్వహించి, తన తండ్రిని జైలునుంచి విడిపిస్తాడు. తంతోపుగా మందాకిని తప్పించుకుపోయి, సేనాపతితో చేతులు కలుపుతుంది.

సేనాపతి సుందర్‌ను, పద్మను, మంత్రిని నిర్బంధించి తాజ ప్రాసాదానికి గొనిపోతున్న సమయంలో ప్రజలు జరిగిన అన్యాయాన్ని గురించి వారిని విడిపించడానికి తుత్తిస్తారు. సుందర్ విజయంసాధిస్తాడు. పద్మ, సుందర్‌లమిలనంతో కథ శుభాంత మవుతుంది.

చిత్రం ఆద్యంతంగా విజయం పొందడానికి, జనాన్ని ఆకర్షించడానికి తగిన హంగులు: సముద్రంలో నావల పయనం, తుఫాను, గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధాలు — ప్రాణయాన్ని కదలించగల తతుంపీలు తృప్తికలిగించగల అన్నిటిని మించి సుప్రసిద్ధి పొందిన ఇద్దరు నాట్య తారలు — పద్మిని, వైజయంతిమాలల నృత్యా లున్నాయి. ఈ నృత్యాలలో ఇద్దరు కలిసి చేసిన నృత్యాలు, విడివిడిగా చేసిన నృత్యాలు కూడా అతి మనోహరంగా ఉన్నాయి.

సుందర్‌గా శ్రీ శివాజీ గణేశన్ నటన అద్వితీయంగా వుంది. మంత్రి భార్యగా శ్రీమతి కన్నాంబ అభినయం వంగతి ప్రత్యేకించి వ్రాయనగత్యంలేదు. సేనాపతిగా శ్రీ వీరప్ప నటనకూడా బాగుంది.

పద్మిని, వైజయంతిమాలల అభినయం, నాట్యం నృత్యం చిత్రానికి ప్రత్యేకాకర్షణ తత్కాల్యమైన మంగళ ప్రత్యేకత చిత్రంలోని సంగీతం. కర్ణ పర్వం కలించే ఈ సంగీతాన్ని సమకూర్చినది హిందీ చిత్రరంగంలో ప్రసిద్ధి పొందిన సంగీత దర్శకుడు శ్రీ సి. రామచంద్ర.

రెండు పాటలకు కెమెరాలో సంగీత దర్శకుడు శ్రీ తమిళ అంశత శాస్త్రిగారి ట్యూన్స్ కూడా ఎంతో బాగున్నవి.

శ్రీ కొత్త శుంగరం సుబ్బు సంభాషణలు వ్రాశారు.

ఒకసారిగాక, రెండుసార్లు చూడాలనిపించే చక్కని వృత్యాలతో విశిష్టమైన సాంకేతికపు విలువలతో అంత చక్కని చిత్రం నిర్మించిన శ్రీ నాగిరెడ్డిగారు అభినందనీయులు.

—రాధాకృష్ణ

(5 వ పేజీ తరువాయి)

ఆ నిరాడంబరతా, సహజత ఒక్కొక్క చిట్టిన ఆ అమాయికత జాబితమాలలుగా గ్రోంపమ్మను.

ఇలాంటి భావ పరవళా పరకాష్ఠమైన కావ్యాలలో తాత్పర్యం కంటే ఆ రీతిబద్ధ ప్రతిపద పరిమ్యందియైన మాధుర్యం ప్రధానం. కనుకనే నేనిని అనువదించడంలో మూలంలోని ఆ అతి విశిష్ట రమ్యమానత ఏదో కొనితావడం తంతు మించిన పని అవుతూ వుంటుంది.

నేనైనా ఈ అనువాద కర్త మంజుభాషా, మన్నుపూ అయిన రీతిలో ముచ్చటగా, కొన్ని చోట్ల ముద్దుగా లీలాశుకుని కృతులను అనువదించినారు.

"శీలతనమున నే నిదె
కేలు మోడ్తు
దీనమతి వెలుగెత్తి
యర్థి తమముంటి,
కరుణ కన మొక్కు నీకన
గమల నేత్ర
జనమగతి నీవిదెలు దయా
శరధి! కృష్ణ!"

ఇలా సాగుతున్న అనూక్తి మిన్నులుపడని వేళ తెన్న నవనవం లేదు కదా.

—విశ్వం.

దర్శకుడు ... సినీనటితో

ఏమన్నాడు ?



మనము ఒక గ్లాసు
రెక్స
త్రాగుదము
ఇది పానీయములలో శ్రేష్ఠమైనది

ఆరెంజ్ స్క్వాష్, లెమన్ స్క్వాష్, లైమ్ జ్యూస్ కార్డియల్, లెమన్ బార్లీ, మరియు పిప్పరమేటి
మీ రెక్స్‌ఫ్లో పోర్టర్‌ను మరువకండి
కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-1
ఏజెంట్లు: వారీ అండ్ కంపెనీ లిమిటెడ్.